బడుగు వర్గాలకు అండగా ఉంటాం

• మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఏప్రిల్ 14: అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుంటూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీ అభ్యర్థి అంబేద్కర్ చౌక్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగు రామన్న మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘ సంస్కర్తగా, అంటరానితనం, కులనిర్మూలన కోసం యోనలేని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, సీనియర్ నాయకుడు యూనిస్ అక్బానీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అలాల అజయ్, బీసీ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, మాజీ జడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వరుపారాణి, ప్రధాన కార్యదర్శి మమత, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

• బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బోథ్‌లోని బస్టాండ్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మూలంగానే అందరికీ సమన్యాయం కలుగుతుందన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, చిన్నయ్య, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఏప్రిల్ 14 : నేరడిగొండలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ రాథోడ్ సాజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, అంబేద్కర్ యువజన, యువజన సంఘాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..

ఇచ్చోడ, ఏప్రిల్ 14 : ఇచ్చోడలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తాంసి, ఏప్రిల్ 14 : గోట్కూరి గ్రామంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు మహేందర్, కాల్చప్ యాదవ్, సునీల్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నిర్మల్ చైన్‌గేట్ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

ఉట్నూర్‌రూరల్ : గంగన్నపేట్‌లో గ్రామస్తులు.

తాంసి: తలమడుగులో..

భైంసా : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా అంబేద్కర్ జయంతి

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పట్టణాలు, ఊరూరా కుల, యువజన, ఉపాధ్యాయ తదితర సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మరికొన్ని చోట్ల విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడువాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ సర్కారు హయాంలో హైదరాబాద్‌లో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ అర్బన్/నిర్మల్ టౌన్/నిర్మల్ చైన్‌గేట్/దిలావర్‌పూర్/ సారంగాపూర్/ ముథోల్/కుభీర్/భైంసా/భైంసా టౌన్/ కుంటాల/ఖానాపూర్ రూరల్/సోన్/ లోకేశ్వరం, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పూలమాల వేసి, నివాళులర్పించారు. అంతకుముందు ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేశారు. అధికారులు రత్నకళ్యాణి, రాజేశ్వర్ గౌడ్, ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జానకీ షర్మిల నివాళులర్పించారు. ఇక్కడ డీఎస్పీ గంగారెడ్డి, ఓవో యూనొస్ అలీ, ప్రవీణ్‌కుమార్, సీఐలు అనిల్, శ్రీనివాస్, ఆర్ఐలు సైలేందర్, రామ్‌నిరంజన్, రామకృష్ణ, డీపీవో సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్టీఆర్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. నాయకులు సాగర్, రావుల రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, టీఎన్జీవో, దళిత సంఘాల ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద, జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో, ఏబీవీపీ, ఏఐటీయూసీ, ఎస్ఎఫ్ఐ, బీడీ కార్మిక సంఘం, ప్రగతి శీల మహిళా సంఘం, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, తదితర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు టీఎన్జీవో అధ్యక్షుడు ప్రభాకర్, రవికుమార్, మోహన్ రెడ్డి, రాజన్న, శశి, నూతన్‌కుమార్, అరవింద్, డిగంబర్, లక్ష్మి, సుజాత, లక్ష్మణ్, సత్యనారాయణ, సాగర్, వెంకటస్వామి, విలాస్ హైమద్, జయవంత్‌రావు చవాన్ ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శాంతినగర్ కాలనీ, వెంకటాపూర్, గొల్లపేట్, గాజుల్‌పేట్, విశ్వనాథ్‌పేట్, సోఫినగర్ కాలనీల్లో దళిత, యువజన, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఎస్టీయూ, టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, టీఎన్జీవో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంతో పాటు, కాల్వ, న్యూ లోలం, సిర్గాపూర్, సాంగ్వీ, కంజర్, సముందర్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ అక్షర, దిలావర్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు పాల్దే అనిల్, సప్పుల రవి, సప్పుల నర్సయ్య, దనే రవి, సూమాంజలి, నాయకులు ముత్యంరెడ్డి, వీరేశ్‌కుమార్, దనే నర్సయ్య, యూసుఫ్, రాజరెడ్డి, అర్గుల రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు జామ్, కౌట్ల(బీ), స్వర్ణ, చించోలి(బీ), ఆలూర్, బోరింగ్, ధని, బీరవెల్లి తదితర గ్రామాల్లో, జామ్ బాలికల గురుకల విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. సారంగాపూర్ నుంచి చించోలి(బీ) ఎక్స్‌రోడ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ తీశారు. ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, నాయకులు, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ముథోల్ మండల వ్యాప్తంగా నిర్వహించిన వేడుకల్లో సీఐ మల్లేశ్, ఎస్ఐ సాయికిరణ్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుభీర్ మండల కేంద్రంతో పాటు, పార్డి(కే), పార్డి(బీ), బెల్గాం, చొండి, మాలేగాంవ్, పల్సి, ధార్‌కుభీర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ పానాజీ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, బొయిడి విఠల్, డాక్టర్ పెంటాజీ, సిద్ధం వివేకానంద, సంతోష్, బంక బాబు, జీ సంజీవ్, దళిత సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. భైంసా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు నారాయణ రావు పటేల్, విఠల్ రెడ్డి, నాయకులు మురళీగౌడ్, మైసేకర్ సాయిలు, బామ్ని రాజన్న ఆనంద్ రావు పటేల్, ప్రసన్నజిత్ ఆగ్రే, గౌతం పింగ్లే, భీంరావ్ డొంగ్రే, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. భైంసాలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రమాదేవి, లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, బీఆర్ఎస్ నాయకులు రావుల పోశెట్టి, రావుల నర్సయ్య, సుంక్లి సురేశ్, చరణ్, తదితరులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే ఆర్టీసీ డిపోలో డీఎం అమృత, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, చందు, భగవంత్ రావు, ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులున్నారు. భైంసా మండల వ్యాప్తంగా నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ చాకేటి అశోక్, బహుజన సంఘం నాయకులు చాకేటి లస్మన్న, నాయకులు భూమారెడ్డి, రామేశ్వర్, అనంతుల సంతోష్, లక్ష్మణ్, దుబాయ్ శీను, నిఖిల్, ఉంబిరి రమేశ్, బొర్రోల్ల శ్రీనివాస్, గంగయ్య, రాజన్న, కార్యదర్శులు చాట్ల గాయత్రి, ప్రియాంక, ప్రసన్నజిత్ హెమ్లె తదితరులు పాల్గొన్నారు. కుంటాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ గజ్జారాం, ఎంపీటీసీ సుధాకర్, కుంటాలలో ఎంపీటీసీ కట్ట రవి, ఓలా, కల్లూరులో బీఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ ధశరథ్, నాయకులు హైమద్ పాషా, మునేశ్వర్ రాజు, తాటి శివ, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ మండలంలో బీర్నంది, సూర్జాపూర్, రాజురా, చందునాయక్‌తండా, తర్లపాడ్, పాత తర్లపాడ్, కొత్తపేట్, గొసంపల్లె, దిలావర్‌పూర్, బావపూర్(ఆర్), బావపూర్ (కే), తదితర గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, అధికారులు పాల్గొన్నారు. సోన్ మండల కేంద్రంతో పాటు, న్యూవెల్మల్, బొప్పారం, కడ్తాల్, సాకెర, గంజాల్, పాక్‌పట్ల, మాదాపూర్, లోకల్ వెల్మల్, నిర్మల్ మండలంలోని ముజ్గి, అనంతపేట్, వెంగ్వాపేట్, రత్నాపూర్‌కాండ్లీ, నీలాయిపేట్, మేడిపెల్లి, తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామంతో పాటు ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలిత భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు. దస్తురాబాద్ మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఆయా చోట్ల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల మండల నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో..

ఎదులాపురం/ఆదిలాబాద్‌రూరల్/ ఉట్నూర్/ఉట్నూర్‌రూరల్/నార్నూర్/గుడిహత్నూర్/తాంసి/బోథ్/ఇంద్రవెల్లి, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం పూలమాలలు వేసి, వేసి, పంచశీల జెండాను ఎగురవేశారు. అనంతరం బస్టాండ్‌లోని చిత్రపటానికి, బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి, అలాగే అంబేద్కర్ చౌక్‌లోని విగ్రహానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఏస్సీడీవో భగత్ సునీతాకుమారితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దుర్గం శేఖర్, భారత్‌వాగ్మారే, రత్నజాడే ప్రజ్ఞాకుమార్, తుల్జాపూరే శోభ, బాలకృష్ణ, సిడాం రాంకిషన్, రమేశ్, మనోజ్, నక్క రాందాస్, పాల్గొన్నారు. అలాగే దళిత, ప్రజా, అంబేద్కర్ సంఘాలు, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అంబేద్కర్ వాదులు పంచశీల జెండాను ఎగురవేశారు. భారీ ప్రదర్శనలు నిర్వహించారు. గుడిహత్నూర్ జడ్పీటీసీ బ్రహ్మానంద్, మాజీ జడ్పీటీసీ మాధవ్, నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీఐటీయూ, సీపీఐఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ (ప్రజా పంథా) నాయకులు, మాదిగ జేఏసీ సభ్యులు, ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు. అలాగే ఇంద్రవెల్లిలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ, మండల బౌద్ధ ఉపాసకులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతోపాటు బుద్ధుడి చిత్రపటంతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. జయంత్యుత్సవాలను సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు. ఆయా పార్టీల నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, దళిత సంఘల నాయకులు, వందలాది మంది బౌద్ధ ఉపాసకులు, దళితులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, కోశాధికారి సునీల్, దళిత సంఘల నాయకులు రాజ్‌వర్ధన్, దిలీప్‌మోరే, సునీల్, దత్తా, ఉత్తమ్, లహుదాస్, దయానంద్, బాపురావ్, నాగరాజ్, బాబాసాహెబ్, చంద్రకాంత్, ఆతీశ్‌కుమార్, ప్రకాశ్, భారత్, నాగోరావ్, సత్యానంద్, రాహుల్, శుద్ధోధన్, విశాల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దిలావర్‌పూర్ : కాల్వలో..

సారంగాపూర్ : ఆలూర్‌లో..

దస్తురాబాద్ : కేజీబీవీలో..

రోడ్డు భద్రతపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 14 : ఆదిలాబాద్‌లోని సాత్నాల బస్టాప్ వద్ద ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రయాణికులు వేసవికాలంలో ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపై పాటించాల్సిన సూచనలు తెలిపారు. రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్టీసీ ద్వారా కల్పిస్తున్న సేవలతో పాటు గమ్యం యాప్ ప్రయోజనాలు వివరించారు. ఆర్టీసీ సిబ్బంది యూసుఫ్, సతీశ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

• మంత్రి సీతక్క

ఇంద్రవెల్లి, ఏప్రిల్14 : దేశంలోని బడుగు బలహీన వర్గాలకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మె మోరియల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులు మంత్రి సీతక్కను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సోన్‌కాంబ్లే మనోహర్, వాగ్మారే కామ్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉత్తమ్ ముకాడే, మాజీ మండలాధ్యక్షుడు సోమోరే నాగోరావ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి కృషి చేయాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 14 : ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్ రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. సంఘ సభ్యులకు ఉండాల్సిన ప్రాథమిక నిబంధనలు, సెలవు నిబంధనలు, సీసీఏ రూల్స్, నాయకత్వ నిబంధనలపై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్, జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎస్ భూమన్న యాదవ్, లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, మండలాల అధ్యక్షులున్నారు.

బుద్ధుని బాటలో నడువాలి

తానూర్, ఏప్రిల్ 14 : ప్రతి ఒక్కరూ గౌతమ బుద్ధుడి బాటలో నడువాలని పరమ్ పూజ్య భంతే దీపరత్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనంద్‌రావుపటేల్, సమత ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్, మాజీ సర్పంచులు తాడేవార్ విఠల్, జాదవ్ మాదవ్‌రావుపటేల్, మాజీ ఎంపీపీ రాజన్న, నాయకులు సుంకెట పోషెట్టి, పోతారెడ్డి, భారతీయ బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు సూర్యకాంత్ పవార్, నాయకులు హున్‌గుందే పుండ్లిక్, భీమ్ పవార్, భగవాన్ పవార్, అంబాదాస్ పవార్, సాయినాథ్ భద్రే, సంజయ్ పవార్, సాయినాథ్ పవార్, సంజయ్ పవార్, శ్రీకాంత్ పవార్, దీపక్ పవార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

పాస్‌పోర్ట్ పోయినది
నేను గడ్డం రాజు తండ్రి గడ్డం గంగమల్లు గ్రా॥ రెవోజీపేట్, మం: దస్తురాబాద్, జి॥ నిర్మల్ తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. T4806250 గల పాస్‌పోర్ట్ రెవోజీపేట్ గ్రామము నుండి దస్తురాబాద్ కు బైక్ పై ప్రయాణించగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
CELL:7032487138

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అభయాంజనేయ కార్యవర్గం

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 14 : నిర్మల్ పట్టణం భాగ్యనగర్‌లోని అభయాంజనేయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా కూనపెద్ద లింగన్న, పాల్దె సునీల్, అధ్యక్షుడిగా మెంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా చాదల రాజన్న, కోశాధికారిగా మాసపల్లి సురేశ్, కో-క్యాషియర్‌గా కిరాడం భూమన్న, ఎలిశెట్టి నారాయణ, ఉపాధ్యక్షులుగా కత్రోజి వెంకటరమణ, నల్ల పురుషోత్తంరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా సిరుల భూమన్న యాదవ్, నలిమెల శ్రీకాంత్‌రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా అట్టోలి సంజీవ్ కుమార్, కందుల శేఖర్, సలహాసభ్యులుగా ఏ గంగాధర్, మెంగ హరీశ్, వీ తిరుపతిరావు, కదం నరేశ్, సుంకరి శివకుమార్, బారడ్ ప్రభాకర్, జుట్టు జైపాల్, ఇందూరి చంద్రశేఖర్ తదితరులు ఎన్నికయ్యారు.

జొన్నల కొనుగోలు కేంద్రం నేడు ప్రారంభం

బోథ్, ఏప్రిల్ 14 : బోథ్ మార్కెట్ కమిటీ యార్డులో సోమవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు కేంద్రం ఇన్‌చార్జి గోలి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లిస్తూ జొన్నలు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా కొనుగోలు తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

గమ్యం యాప్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డిపో మేనేజర్ కల్పన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 14 : ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం డిపో మేనేజర్ కల్పన ప్రయాణికులు, అధికారులకు గమ్యం యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రయాణికులతో గమ్యం యాప్ డౌన్‌లోడ్ చేయించి ఎలా వినియోగించాలో వివరించారు. ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 14 : సిరికొండలో సామాజిక కార్యకర్త బొడ్డు దత్తు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ నవీన్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గంగాధర్, మల్లేశ్, సందీప్, రవి పాల్గొన్నారు.

కోరటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

జైనథ్, ఏప్రిల్ 14 : బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గోవర్ధన్ కోరారు. ఆదివారం కోరట శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవర్ధన్ మాట్లడుతూ రాష్ట్రంలో ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. 24 గంటల పాటు విద్యుత్ లేక నీరు లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఎస్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, కోరట సర్పంచ్ రాధ, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సారంగాపూర్, ఏప్రిల్ 14 : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అడిషనల్ జడ్జి జోగినిపల్లి భవిష్య అన్నారు. మండలంలోని జామ్ కేజీబీవీలో ఆదివారం జరిగిన అంబేద్కర్ జయంతి, చట్టాల అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చాలా మందికి చట్టాలపై అవగాహన లేకపోవడంతో చిన్నచిన్న గొడవలు చేసుకొని కోర్టుల చుట్టూ తిరిగి, బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజలింగం, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ లింగగౌడ్, అడ్వకేట్ రాజు, ఎస్ఐ చంద్రమోహన్, ఎస్‌వో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మాట్లాడుతున్న అడిషన్ జడ్జీ భవిష్య

ఎదులాపురం, ఏప్రిల్ 14 : విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాంప్రసాద్ మాట్లాడుతూ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. అంబేద్కర్ గురించి ప్రతి విద్యార్థికి తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్యవర్గం

భైంసా, ఏప్రిల్ 14 : మున్నూరుకాపు భైంసా పట్టణ కార్యవర్గాన్ని ఆదివారం గణేశ్‌నగర్‌లో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గంగాధర్, అధ్యక్షుడిగా ఎనుపోతుల మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల గోపాల్, కోశాధికారిగా తూమోల్ల దత్తాత్రి, సలహాదారులుగా అల్లం పోశెట్టి, పురస్తు గోపాల్, న్యాయ సలహాదారుడిగా మురళిని ఎన్నుకున్నారు. వీరిని పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

పాఠశాల వార్షికోత్సవం

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 14 : మస్కాపూర్‌లోని ఎల్ఆర్ ఫంక్షన్ ప్యాలెస్‌లో విజేత ప్రైవేట్ పాఠశాల 14 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, వెంకటమహేంద్ర, రాజేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ సైదరావు

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 14 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఖానాపూర్ పట్టణంలోని పలు కూడళ్ల వద్ద పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం ఐబీ, తెలంగాణ చౌరస్తా వద్ద సీఐ సైదరావు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. వారి వెంట పెంబి ఎస్ఐ శంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

గ్రామానికి పేరు తీసుకురావాలి

జైనథ్, ఏప్రిల్ 14: విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకొని సమాజానికి, తమ స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య అన్నారు. ఆదివారం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తల్లెల కీర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది. ఇటీవల కీర్తి రాసిన రాము సోము కథ తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీల్లో ఉత్తమ కథగా ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తల్లెల శోభ, భూమన్న, దాసు, అడెల్లు, అశోక్, రాకేశ్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థిని కీర్తిని సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య